ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Largest Circulated Telugu Daily Published From The Capital

Regd. No. H/SD-6.

ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

సంపుటి : 14 సంచిక 109 * సికిందరాబాద్ 24—1—1974 గురువారం * 4 పేజీలు : 14 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఫానిక పద్ధతి ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-60	5-00	6-70
మూడు నెలలకు	12-85	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-50	60-00	68-40

వివరాలకు :— సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం. ప్ర.)

శ్రీ వెంకటేశ్వర జువెలర్సు
ప్రో: పల్లి వెంకటేశులు అండ్ సన్సు
అద్భుత కాంతితో ప్రకాశించు
1. అమెరికన్ ఆర్టు డైమండ్సు
2. స్విస్ కల్చర్ వజ్రములు
జనరల్ బజార్ సికిందరాబాదు
గుడ్ షాపింగ్ కై మీకున్న సదవకాశ బజార్ హైదరాబాదు

రాష్ట్రంలో అమ్మకంపన్ను రూపాయికి పైన వంతున పెంచడానికి బిల్లు

కొన్ని మోటారువాహనాలపై సర్చార్జీ, ఆదనంగా వినోదపన్ను విధించడానికి ప్రతిపాదనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 23

ఒకటిన్నర మించిన చౌట్ల అమ్మకం పన్ను విధించ దగిన సరకుల విషయంలో పన్ను సాధారణ రేటును రూపాయికి మూడు నుండి నాలుగు పైసలకు పెంచడానికి ఉద్దేశించిన బిల్లును ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు విధాన సభలో ప్రవేశపెట్టారు.

రాష్ట్రంలో అభివృద్ధిపథకాల అమలుకు అదనపు వనరుల సమీకరణకై ప్రభుత్వం యీ బిల్లును తీసుకువచ్చింది.

ఒకటిన్నరకంటే చౌట్ల పన్ను విధించ దగిన సరకుల వ్యాపార మొత్తం కనీస పరిమితిని 15వేల రూపాయలనుండి 25వేల రూపాయలకు పెంచాలనికూడా బిల్లు లో ప్రతిపాదించారు.

[illegible] అమ్మకపు పన్ను సవరణ చట్టంలో "వినోదం" అనేదానికి నిర్వచనాన్ని సవరిస్తారు. ఇతర రకాల వినోదాలను దీని నుండి మినహా ఇస్తారు.

ప్రదర్శన పన్నును రద్దుచేయ డానికి బదులు దర్శన చిత్రాలు, జూ, క్రీడా పోటీలు, వినోదం పన్ను చెల్లింపుకుండి మినహాయించే అధికారమునపరిమితం చేయడానికి కూడా యీ బిల్లు ఉద్దేశించబడినది.

మోటారువాహనాలపై సర్చార్జీ విధించ డానికి ఉద్దేశించిన బిల్లును రవాణాశాఖ మంత్రి శ్రీ జి. లొక్కారావు ప్రవేశపెట్టారు.

సైకిళ్ళ కొనుగోలుపై మొదటి 100 కిలోమీటర్ల ప్రయాణానికి ఐదుశాతం వంతున 100 నుండి 240 కిలోమీటర్ల వరకు పదిశాతం వంతున 240 కిలోమీటర్ల పైన 15శాతం వంతున సర్చార్జీ విధించడానికి ప్రతిపాదించారు. అయితే సైకిళ్ళపై పయాణ దూరంతో నిమిత్తం లేకుండా ఐదుశాతం వంతున సర్చార్జీ విధించారు.

పెట్రోలు బంకులు, రవాణా వాహనాలపై పదిశాతం వంతున అదనపు పన్నును 1974 ఏప్రిల్ ఒకటవ తేదినుండి విధించడానికి బిల్లులో అవకాశం కల్పించారు.

ఐదు వందలకు పైగా మోటారు వాహనాలుకల యజమానుల వాహనాలపై 1973 ఎప్రిల్ ఒకటవ తేదినుండి అమలులోకి వచ్చే విధంగా రూపాయికి 30 పైసలకు మించకుండా అదనపుపన్ను విధించడానికి కూడా ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నది.

ట్రాక్టరు ఇతర మోటారు వాహనాలను గృహోపయోగానికి వినియోగించుకుంటే వాహనానికి త్రైమాసికానికి 25 రూపాయల వంతున అదనపు పన్ను విధిస్తారు.

రైలు చార్జీలు పెరిగే సూచన

న్యూఢిల్లీ, జనవరి 23 (పి టి ఐ.)
1974-75 రైల్వే బడ్జెట్‌కు ఫిబ్రవరి 27న అనగా కేంద్ర బడ్జెట్‌కు ముందు రోజున పార్లమెంటుకు సమర్పిస్తారు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 18న రాష్ట్రపతి ప్రసంగంతో ప్రారంభం కానున్నప్పటికీ మామూలుగా బడ్జెట్ సమావేశం మొదటిరోజుల్లో ప్రవేశపెట్టబడ్డట్టు ఈసారి బాలా రోజులు వాయిదా వేశారు.

రైల్వేలకు కలుగుతున్న నష్టాన్నికొంత పూడ్చడానికి రైల్వే కార్మికుల రేట్లు రవాణా చార్జీల హెచ్చింపును రైల్వే బడ్జెట్‌లో ప్రతిపాదిస్తారని ఆశిస్తున్నారు అధికారులు తెలిపారు.

లోకో సిబ్బంది హామీ

రైల్వే మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి నేడొక ప్రకటన చేస్తూ గత ఆగస్టు డిసెంబరు నెలలో సమ్మె జరిపిన లోకో సిబ్బందిపట్టిన సామాలినుమలు జరపడం లోఏర్పడిన పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ హామీలు అమలు జరపలేదనే నేపంతో మరల ఆందోళన జరుపుతామని లోకో సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. విజయపతి నిన్న ప్రకటించడం ఆశ్చర్యాన్ని ఆందోళనను కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రానికి మధ్యగా ఉండేచోట కేంద్ర విశ్వవిద్యాలయం

విధాన సభలో శ్రీనివాసులురెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 23

ఏ ఉద్యోగ వర్గకంక్షింద కలకొల్పే కేంద్ర విశ్వవిద్యాలయం రాష్ట్రానికి మధ్యలో ఉండేటు శ్రీశైలం, నాగార్జున సాగర్ లేక ఉస్మానియా పెటవంటి పదేశాలలో ఎక్కడో ఒకచోట ఏర్పాటు చేయాలని సోషలిస్టు రెమ్యూనరేటివ్ ఫ్రంట్ నాయకుడు ఎన్. శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి చేసారు.

పాంతీయతర్వ దోరణులు సమసిపోవడానికి ఆ విధమైన చర్య లోద్భవగలదని గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై విధానసభ చర్చ సందర్భంలో నేడు మాట్లాడుతూ ఆయన అన్నారు.

పరిశోధన కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇండేరీతిలో ఆ విశ్వవిద్యాలయానికి రూపకల్పన చేయాలని మాజీముఖ్యమంత్రి ఎమ్ ఆర్. అప్పారావు (కాం) సూచించారు.

హైదరాబాద్‌లో కలకొల్పే ఆ కేంద్ర విశ్వవిద్యాలయం క్యాంపస్ నొక దానిని ఆంధ్ర ప్రాంతంలో నెలకొల్పాలని ఆయన అన్నారు. పెద్దపెద్ద భవనాలు ఉన్న నూజివీడువంటి చోట ఆక్యాంపస్‌ను నెలకొల్పితే బాగుంటుందనికూడా ఆయన సూచించారు.

పాలిటెక్నిక్ కాలేజీలన్నిటినీ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయాలని శ్రీ ఎమ్ ఆర్ అప్పారావు సూచించారు.

ఎన్. జి రంగా అయికులని శ్రీయుతులు బి. వి రామకృష్ణారావు, ఆమోస్ లను తిరిగి ఉద్యోగాలలో నియమించాలని కడప జిల్లా కాల్వలపై నివేదికను సభకు సమర్పించాలని శ్రీనివాసులురెడ్డి కోరారు.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాలొన్న వారిపై కిమినల్ కేసులన్నీ ఉపసంహరించుకుంటామని వాగ్దానాన్ని ప్రభుత్వం ఇంతవరకూ అమలుపరచలేదనిఆయనఅన్నారు.

సేలంపాడు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పని ఒకవైపు సాగిపోతుంటే ఫ్యాక్టరీ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పని మాత్రం

(మిగతా 2వ పేజీలో)

జబల్‌పూర్‌లో కర్ఫ్యూ

జబల్‌పూర్, జనవరి 23 (పి టి.ఐ)
జబల్‌పూర్‌లోని వివిధ ప్రాంతాలలో అధికధరలవ్యతిరేక ఆందోళనకారులుదౌర్జన్య సంఘటనలకు తలపడ్డందువల్ల అప్రకటితంగా నేడు సాయంత్రం 6 గంటలనుండి 24 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

ఇక్కడికి 40 కి.మీ.లో సంస్కారధీక్షలు సమాంచిన ఉపాధ్యాయులను పరామర్శించడానికి వెళ్లిన విద్యార్థులు తిరిగివెళుతూ రాళ్ళు వరం కురిపించారు. పోలీసులపై పగులగొట్టారు. దాడిలో కన్నింపిన ఒక పోస్టాఫీసును తగులబెట్టడానికైతే విఫల యత్నంచేసారు. విద్యార్థులు రాళ్ళుదుర్విన సంఘటనలో 48 మంది పోలీసులతోసహా 74 మందికి తీవ్రగాయాలుతగిలాయి. వీరిని చెదరగొట్టడానికై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. 127 మందిని అరెస్టు చేసారు.

పోస్టు కార్డును రద్దు చేసే యోచన లేదని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 23 (పి.టి.ఐ)
పోస్టు కార్డు నొకర్యాన్ని పూర్తిగా రద్దు పరచే ప్రతిపాదన ఏదీ ఉత్తరప్రత్యుత్తరాలశాఖ పరిశీలనలో లేదని నేడు ఇక్కడి అధికారికంగా తెలియ వచ్చింది.

పోస్టుకార్డు మూలంగా యేటా 8 కోట్ల రూపాయల నష్టం వస్తున్నందువల్ల వ్యాపార సంస్థలు కార్డు వాడుతున్న, తామ తెలియజేయదలచుకున్న సమాచారాన్ని కార్డులపై ముద్రించి ఉపయోగించడాన్ని నిషేధించే ప్రతిపాదన మన్నుకు ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలుస్తున్నది.

అమేల్ నేర్ వద్ద కాల్వల్లో 15 ఏళ్ల బాలుని మృతి

ఔరంగా., (మహారా.) జనవరి 23 (పి.టి.ఐ)
ఇక్కడికి 60 కి.మీ.ల దూరంలో అమేల్‌నేర్ పట్టణంలో నేడు మధ్యాహ్నం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని భంగపరచ ప్రయత్నించిన మూకలపై పోలీసులు కాల్పులు జరిపగా 15 ఏళ్ల ఒక బాలుడు మరణించాడు.

పుదుచ్చేరి ఎన్నికలపై ఉభయ కాంగ్రెస్ పార్టీల సర్దుబాటు

మద్రాసు, జనవరి 23 (పిటిఐ)
పుదుచ్చేరి రాష్ట్రంలో ఫిబ్రవరి 5న విధాన సభకు జరుగనున్న ఎన్నికలలో మొత్తం 30 స్థానాలలోనూ 13 స్థానాలలో సంయుక్త కాంగ్రెస్ అధికార కాంగ్రెస్‌తో సర్దుబాటు [illegible] పోటీకి నిలబడుతుంది అధికార కాంగ్రెస్ మిగతా 14 స్థానాలలో పోటీ చేస్తుంది.

శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ నాయకత్వంలోని అన్నా డి.ఎమ్.కె. పార్టీ 28 స్థానాలలోనూ ఈ పార్టీలో ఎన్నికల సర్దుబాటు చేసుకున్న కమ్యూనిస్టు పార్టీ మిగతా 7 స్థానాలలోనూ పోటీ చేస్తాయి.

ఎరువుల కొరతపట్ల అసెంబ్లీలో అన్ని పార్టీల సభ్యుల తీవ్ర ఆందోళన

కేంద్రం నుండి సరఫరా పెంచుకొనేందుకు యత్నిస్తున్నట్టు ఉపముఖ్యమంత్రి సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 23

రాష్ట్రానికి బాలాతక్కువ మొత్తంలో ఎరువులు కేటాయించడంవల్ల, బహిరంగ మార్కెట్ లో వలసావడంవల్ల అధికార పక్ష సభ్యులతోసహా విధానసభలో నేడు అన్నిపార్టీల సభ్యులూ ఆందోళన ప్రకటించారు.

ప్రభుత్వమూ, అధికారులూ అవినీతిని నిర్మూలన పట్టించుకోని ఫలితంగా రాష్ట్రానికి తగు మొత్తంలో కేంద్రం ఎరువులు కేటాయించలేదని పొదుపాన తీర్మానంపై మాట్లాడుతూ సభ్యులు ఆరోపించారు.

వ్యవసాయశాఖ అధికారులు, గ్రామాభివృద్ధి అధికారులు, జిల్లామార్కెటింగ్ పెద్ద దేవనతోసహా ఎరువుల సరఫరా కార్యక్రమంలో ఉన్న అందరూ అక్రమపద్ధతులకు తలపడి విపరీతంగా డబ్బు ఆర్జించారని ఫిర్యాదుచేసూ దానిపై విచారణకు శాసనసభ్యుల కమిటీని నియమించాలనీ లేదా బహిరంగ విచారణ జరిపించాలని కొందరు సభ్యులు కోరారు.

మొత్తం రాష్ట్రమంతటా ఎరువుల సరఫరాకు ఒకేసంస్థ, ఒకేపద్ధతి ఉండాలని సభ్యులు కోరారు.

ఎరువుల సరఫరా విధానంపై మంత్రి నిర్ణీత ఉపసంఘం త్వరలో ఒక నిర్ణయం గైకొనగలదని సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఉపముఖ్యమంత్రి బి. వి. సుబ్బారెడ్డి చెప్పారు.

ఎరువుల కొరత తీవ్రంగా ఉండడంపట్ల ప్రభుత్వంకూడా ఆందోళన చెందుతున్నదని ఆయన అన్నారు.

ఎరువుల కొరత సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళామనీ, అధికమొత్తంలో ఎరువులు తెచ్చుకోవడానికి అయిశక్తులా కృషి చేస్తామనీ ఉపముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో రసాయనిక ఎరువుల కొరత తీవ్రంగా ఉన్న విషయం వాస్తవం. రైతులకు పరాసంగా అవసరమైన నత్రజని ఎరువులకు కొరత ఏర్పడింది. ముఖ్యమైన ఆహారపంటలకూ ఇతర పైరులకూ 1973 అక్టోబరు నెలలో 18 వేల టన్నుల నత్రజని ఎరువులు అవసరంకాగా మొత్తం 83,140 టన్నులు మాత్రమే సరఫరా అయినాయి. కనుక రబీపంట కాలంలో 28 అక్షరాల 93 వేల టన్నుల నత్రజని ఎరువులు అవసరంకాగా, కేంద్రం నిర్ణయించిన కోటా లక్షా 31 వేల టన్నులు దానిలో దేశంలోపలికూడా వాస్తవంగా చేరిన సరకు 63 వేల టన్నులు మాత్రమే మరి 12 వేల టన్నులు ఈ నెలాఖరుకు చేరవచ్చని భావిస్తున్నట్టు ఉపముఖ్యమంత్రి చెప్పారు.

గత సంవత్సరం ఎరువుల సరఫరా పనరుబులమారు ఉండగా, ఈ సంవత్సరం కేంద్ర కోటా ఒక్కటేనని, దానిలో ఎరువులకు మరింత కొరత ఏర్పడిందని ఆయన తెలిపారు.

అధికంగా ఎరువులలో రకం శాతం మీద అధికారాలబడి రకం పెరులకే కేటాయించడం సరియైనదేనని దానివల్ల పంట అధిక మౌతుందని, అయితే, మిగతా పెరులకు కేటా

(మిగతా 8 వ పేజీలో)

కేంద్ర యూనివర్సిటీలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని సి.పి.ఐ. విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 23

హైదరాబాద్‌లో నెలకొల్పే కేంద్ర విశ్వవిద్యాలయం పారిశ్రామికీకరణకు, రాష్ట్రంలో ఇతర అభివృద్ధి అవసరాలకు అనుగుణమైన విద్యా వ్యవస్థను రూపొందించాలని రాష్ట్ర శాసనసభ్యులను పార్టీ నాయకులు నేడు కేంద్ర విశ్వవిద్యాలయంపై ప్రభుత్వం నియమించిన అధ్యయన బృందానికి సమర్పించిన ఒక మెమొరాండంలో అభ్యర్థించిందని పార్టీ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

రాష్ట్ర శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర జిల్లాపరిషత్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి వి. కృష్ణారావు నేడు డాక్టర్ జాకీర్ అధ్యక్షుడుగల కేంద్ర బృందాన్ని కలుసుకుని తమమెమొరాండాన్ని సమర్పించారు.

ఈ విశ్వవిద్యాలయానికి జరిపే అన్ని నియామకాలలోను రాష్ట్రంలోని అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ మెమొరాండంలో అభ్యర్థించారు. మరికొన్ని ఇతర సూచనలతో పాటే పట్టభద్రుల లబ్ధిపై దృష్టి సారించాలని, ఈనియామకాలలో హైదరాబాద్‌లో నెలకొల్పే కేంద్ర విశ్వవిద్యాలయానికి, దేశంలోని ఇతర ప్రాంతాలలో నెలకొల్పిన కేంద్ర విశ్వవిద్యాలయాలకు పద్ధతి నిర్దిష్టమైన తేడా ఉండాలని అందులో పేర్కొన్నారు.

ఎటువంటి పోటీకు సిద్ధపడ్డ కేంద్ర విశ్వవిద్యాలయంలో రాష్ట్రంలోని బలహీనులకు ప్రవేశాలకు అవకాశం కల్పించాలని మెమొరాండంలో సూచించారు. ఇతర రాష్ట్రాలకు కొంత శాతం సీట్లను రిజర్వు చేయవచ్చునని ప్రవేశాలకు పరీక్ష నిర్వహించడం కంటే ఇంటర్ పరీక్షలో వచ్చిన మార్కులు ప్రాతిపదికగా తీసుకోవడం మంచిదని అందులో సూచించారు. పోస్టు గ్రాజువేషన్ స్థాయి కోర్సు ప్రవేశాలకు ఎంట్రెన్స్ పరీక్ష పాటించడమే సరియైనదని అయన పేర్కొన్నారు.

పాలనావ్యవస్థ ప్రజాస్వామ్యయుతమైన దిశలో ఉండాలని, అన్ని స్థాయిలలోను బోధనకు ఇందులో ప్రాతినిధ్యం ఉండాలని, వివిధ సంఘాలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం ఉండాలని అందులో సూచించారు.

ఉద్యోగాలకు పనికి వచ్చే పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను ప్రవేశపెట్టాలని, టీచర్ ట్రైనింగ్‌లో కొత్త పద్ధతులను ప్రవేశపెట్టాలని అందులో అభ్యర్థించారు.

బోధనా భాషగా ఆంగ్లము ఉండాలని, అయితే విద్యార్థులు పరిషత్తులలో ఇంగ్లీషు, తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో జవాబులుంసే అవకాశం ఉండాలని అందులో సూచించారు.

సెనేట్ సభ్యుని విజ్ఞప్తి

ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ సభ్యుడు శ్రీ అయశంకర్ కూడా డాక్టర్ జాకీర్‌ను కలుసుకుని కేంద్ర విశ్వవిద్యాలయం విషయంలో ఆయనకు ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ విశ్వవిద్యాలయంలో కేవలం ఇంగ్లీషు మాధ్యమే బోధనా భాషగా ఉండాలని ఆయన సూచించారు.

హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న కళాశాలను ఈ యూనివర్సిటీకి అనుబంధ కళాశాలలుగా చేయాలన్న సూచనను ఆయన తన మెమొరాండంలో వ్యతిరేకించారు. దీనివల్ల ఉస్మానియా యూనివర్సిటీ ప్రాముఖ్యత దెబ్బతింటుందనీ, అంతేకాక ఈ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు గల పక్షాన వాళ్ళ పోతుందనీ ఆయన పేర్కొన్నారు.

కేంద్ర నాయకులతో ముఖ్యమంత్రి చర్చలలో నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 23 [పి.టి.ఐ]
ఆహార ధాన్యాల కొరత, అధిక ధరలకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళన వల్ల శాంతి, భద్రతల పరిస్థితి క్షీణించి పోతున్న గుజరాత్ రాష్ట్రానికి హెచ్చు మొత్తంలో వెంటనే తిండిగింజలు సరఫరా చేస్తారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీచిమన్‌భాయి పటేల్ నేడిక్కడ కేంద్ర నాయకులతో చర్చలు జరిపిన దరిమిలా ఈ నిర్ణయం గైకొన్నారు.

గుజరాత్‌లో శాంతి, భద్రతల పరిస్థితి గురించి అయన కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షితతో రెండు గంటలపాటు చర్చలు జరిపారు. రాష్ట్రహోంశాఖ కార్యదర్శి పోలీస్ ఇన్స్పెక్టర్ — జనరల్‌తోడా ఈ చర్చల్లో పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాజక పరిస్థితి సృష్టించి వారిపై కఠిన చర్యలు గైకొనాలని ఈసమావేశంలో నిర్ణయం గైకొన్నారు. ఒక బటాలియన్ మేర సి. ఆర్. పి. దళాలను పంపడానికి కేంద్రం అంగీకరించినది. కొన్ని పరిసరాల పిబుపుమేరకు వచ్చేశుక్రవారం నాడు జరుగనున్న "గుజరాత్ బంద్" సందర్భంగా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటుకుకూడా నిర్ణయం గైకొన్నారు.

రాష్ట్రపతి పాలనకు తావులేదని పటేల్ ప్రకటన

అహమ్మదాబాద్.
గుజరాత్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కొంతమంది కాంగ్రెస్ శాసన

(మిగతా 8 వ పేజీలో)

కచ్చతీవుపై ఇందిర సిరిమావో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 23 (పి.టి.ఐ)
భారత, శ్రీలంక ప్రధానులు వేరు ఉదియం ఇక్కడ సుహృద్భావపూరితమైన వాతావరణంలో రెండు గంటలసేపుచర్చలు జరిపారు. ప్రధానంగా కచ్చతీవు శ్రీలంకలోని జాతీయుల సమస్య అంతర్జాతీయ పరిస్థితి హిందూ మహాసముద్రం, చమురు సంక్షోభం, వాళ్ళచూసేయా, భారతఉపఖండం పరిస్థితుల గురించి వారు చర్చించారు.

భారతీయులు చర్చలు జరిపినప్పుడు అదిలో అరగంటసేపు అధికారులు లేదుగా వాలొనలేదు. అతరువాత అధికారులు కూడా చర్చలలో పాల్గొన్నారు.

చాలా సుహృద్భావ పూరితమైన వాతావరణంలో చర్చలు జరిగాయని శ్రీ లంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే చెప్పారు అంతకు మించి వివరించడం ఇందే వీలులేదని కూడా ఆమె అన్నారు.

నేటి ఉదయం చర్చల సరళి గురించి అధికారికంగా ఎవరూ చెప్పనప్పటికీ హిందూమహాసముద్రం విషయం చర్చకు వచ్చినప్పుడు వియాగో గార్సియాలో అమెరికా నౌకాస్థావరం ఏర్పాటు విషయం ప్రస్తావనకు వచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

భారత, శ్రీలంకలమధ్య వర్తమాన దేశాలు ప్రధానంగా గురయిన చమురు సంక్షోభం గురించి ఉభయదేశాల ప్రధానులూ పరస్పరం అభిప్రాయాలు తెలుపుకున్నారు. చమురు ఉత్పత్తిచేసే అరబ్ దేశాలకుకూడా అధికభాగం అభివృద్ధిదేశాలే కాబట్టి, చమురు వినియోగంలో వర్తమాన దేశాలకు తోడ్పడే చర్యల గురించి అక్కడ ఎంతవరకు సాధ్యమో శ్రీమతి సిరిమావో సూచించవచ్చని అంతకుముందు భావించారు.

భారత ఉపఖండ దేశాలమధ్య సంబంధాల మెరుగుదలకు మన ప్రభుత్వం గతకొన్ని చర్యలను శ్రీలంక ప్రధానికి, అధికారులకు భారత ప్రతినిధివరం వివరించినట్లు తెలుస్తున్నది.

విదేశాంగశాఖ మంత్రి స్వరణ్‌సింగ్, సహాయమంత్రి సురేంద్రపాల్‌సింగ్, కార్యదర్శి కేవల్‌సింగ్, ప్రధాని కార్యదర్శి పి. ఎన్ ధార్ విదేశాంగశాఖలో అదనపు కార్యదర్శి ఎమ్. ఎ. రహమాన్ మన ప్రభుత్వం తరపున చర్చలలో పాల్గొన్నారు.

దేశంలో చక్కెర, సిమెంట్ వినియోగం పైత్వరలో ఆంక్షలు

చమురు కొరతను ఎదుర్కొడానికి ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, జనవరి 23 [పి.టి.ఐ]
దేశంలో చమురు కొరత పరిస్థితిని ఎదుర్కొడానికిగాను సిమెంట్, పంచదారను ఎక్కువగా ఎగుమతి చేయడానికి పిలుగా దేశంలో బాగా వినియోగంపై ఆంక్షలు త్వరలోనే విధించవచ్చు.

ఈవిషయాన్ని ఇద్దరు కేంద్రమంత్రులు నడచిన రెండు రోజులలో పార్లమెంటు సభ్యులతో మాట్లాడుతూ సూచనప్రాయంగా తెలియపరచారు.

వాణిజ్య మంత్రి శ్రీ దలోపాధ్యాయ తమ శాఖ అధికారులకు సలహా సంప్రదింపులతో ఈ మాట చెప్పారు. మరో మంత్రి శ్రీ సిసు బహుశ్యాం కొన్ని గంటల సమయంలోనే రెండుసార్లు వినియోగాన్ని తగ్గించాలనే మాటలు చెప్పారు. చమురును పొదుపుగా వాడాలనీ, పారిశ్రామికోత్పత్తిని పెంచాలని రాష్ట్ర మంత్రుల సమావేశంలో ఆయన సూచించారు.

పాకిస్తాన్ లేఖపై స్పష్టీకరణలు కోరినట్లు ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 23 [పి.టి.ఐ.]
భారత-పాకిస్తాన్‌లమధ్య మామూలు సంబంధాలు నెలకొనడానికై అమలు జరపవలసిన చర్యలపై చర్చలకు మన ప్రభుత్వం గత నెల 31న పంపినట్టు ప్రతిపాదనలకు పాకిస్తాన్ ప్రభుత్వం సంతృప్తికర మైన జవాబు ఇవ్వనందువల్ల పాకిస్తాన్ ప్రభుత్వం లేఖకు మన ప్రభుత్వం స్పష్టీకరణలు కోరింది.

కమ్యూనికేషన్ పునరుద్ధరణ జరగాలని పాకిస్తాన్ కోరిందనీ అయితే కమ్యూనికేషన్లు అనే పదంలో ఏయే అంశాలను పాకిస్తాన్ దేరుస్తున్నదో స్పష్టం కావడం లేదని అధికారవర్గాల తెలిపారు.

పంచాంగం

గురువారం, జనవరి 24

స్వస్తి శ్రీ శోభకృత్ సంవత్సర మాఘమాస శుక్ల పౌర్ణమి సాయం 6 గం. 6-57 నిముల వరకు తదుపరి విదియ ప్రారంభం రాత్రి గం. 8-15 నిముల వరకు. తదుపరి పంచమి రాత్రి గం. 12-41 నిముల నుండి గం. 3-27 నిముల వరకు.

దినమంతా యోగ సర్వసాధారణంగా అనుకూలము

ఉదయము వ్యవసాయములకు, ఉద్యోగ ప్రయత్నములకు గృహప్రవేశములకు మేలైనది.

మధ్యాన్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు, కీడారంగ సంబంధ విషయములకు, శుభము కాదు.

వ్యాపార రంగం:- చెప్పి అంగారపాలు, యత్నాధిక్యముగా నుండును. నూనె లు, కూరగాయలకు, పత్తి, జనపనార, స్థానము, పెట్టుడర తగును.

ఆంధ్ర భూమి

గురువారం, 24 జనవరి, 1974

అముఖ్యముఖ్యాంశాలు

పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనార్దన రెడ్డిగారు ఇటీవల ఒకానొక వేదికనుండి ప్రసంగిస్తూ యథాలాపంగా వెలిబుచ్చిన అభిప్రాయం, లేదా చేసిన ప్రకటన మొన్న అసెంబ్లీలో చిమర్శకు గురియైనది. అదనూత్నాల పథక నిర్వహణకు రాష్ట్రప్రభుత్వానికి కేంద్రం వందకోట్ల రూపాయలు విరాళంగా ఇస్తుందన్నారట మంత్రిగారు:- కమ్యూనిస్టుపారి కాసన సభ్యులు శ్రీయుతులు వేములపల్లి శ్రీకృష్ణ, మఠా సత్యనారాయణ ఉభయులూ మంత్రిగారి ప్రకటనపట్ల నిరసన తెలిపారు:- కేంద్రం నుండి ఎక్కువ సహాయం కావలసిన సమయంలో మంత్రిగారే వంద కోట్ల అంకె సూచిస్తే కేంద్రం [illegible] పోయే ప్రమాదమున్నదన్నారు:- సభ్యుల విమర్శకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారు మొత్తం సమస్యను క్రమ పద్ధతిలో క్రమిక్కి వివరించారు:- నిజానికి జనారెడ్డిగారు అలా అనలేదని చెప్పి అపోహ తొలగించారు - పత్రికలలో వెలువడిన ప్రసంగపాఠం సరిగా లేదటట:- జనారెడ్డిగారు ముఖ్యమంత్రికి అలా స్పష్టం చేశారట:- విషయం అంతటితో సమాప్తం కావలసింది:- వార్తా ప్రచురణలో లోపం ఉన్నప్పుడు జనారెడ్డిగారు వెంటనే దాన్ని ఖండిస్తూ ఒక ప్రకటనవేసి ఉండవలసిందని ప్రతిపక్ష సభ్యులన్నారు. (ఈ మేరకు పత్రికా వార్తలు సక్రమంగా ఉన్నాయని విశ్వసించుదాము:- సభలో తెలుగు ప్రసంగాలను ఇంగ్లీషులోకి, ఇంగ్లీషు ప్రసంగాలను తెలుగులోకి అనువదించి ప్రచురించేసరికి అవకతవకలూ అపోహలూ తప్పనిసరిగా వస్తున్నాయి:- సరిగాని వార్తలన్నిటినీ ఖండిస్తూ ప్రకటనలు చేయడం మంత్రులకు సాధ్యం కానేరదు:- దహలాకా అనవసరంకూడా:- స్వల్ప స్థాయిత్యాలను విస్మరించడం అందరికీ హాయి - అది అటుంచి ఇక్కడ ఇంకొక్క అంశాన్ని పేర్కొన్నారు - ఒకవేళ మాట వరుసకు జనారెడ్డిగారు 100 కోట్ల అంకె ప్రస్తావించారనుకుందాము:- అంతమాత్రానికే కేంద్ర సహాయం తగిపోయే ప్రమాదం వచ్చిపడుతుందా? దాన్నే సవరిమాటగా ఎవరైనా తీసుకోగలరా? యదాలాపంగా ఏదో అన్నారాయన:- ఈ సందర్భంలోనే ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారు మొత్తం వ్యవహారాన్ని వివరించారు:- జనారెడ్డిగారు సభలోనూ మీడియాలోనూ కేంద్రం ఇచ్చినదంటనుకుందాం అంతటితో సంబరపడి లాభం లేదు:- వాడని సద్వినియోగం చేసే ప్రతిపాదనలు సిద్ధంగా ఇతర పద్దులతో నిమిత్తంలేకుండా ఆరు నూత్నాల నిర్వహణ కార్యక్రమానికి జారీసహాయం అందుతుంది:- కేంద్రం భూరివిరాళం ఇస్తుందికాని ఇచ్చితంగా ఎంత ఇస్తుందో ప్రస్తుతానికి తెలియదు:- వివరాలకు మరి కొంతకాలం నిరీక్షించాలి:- రాష్ట్ర పంచవర్ష ప్రణాళికకే ఇంత వరకూ తుదిరూపం రాలేదు:- ప్రతీదీ పరిశీలనా స్థాయిలోనే ఉంది:- పారిశ్రామికాభివృద్ధి కాలక్రమాలకు కేంద్రం వీలైనంత ఎక్కువ సహాయం అందిస్తుందని ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీగారు మాట ఇచ్చారట:- కొన్ని సంవత్సరాలనుండి మన రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి పూర్తిగా స్తంభించిందని:- కారణాలు అందరకూ తెలుసును:- నేటి కర్తవ్యం ఏమిటో అందరూ నడుంబిగించి కార్యక్షేత్రంలోకి దిగి పెద్ద యెత్తున ముందుకు సాగాలి గాని చిల్లరఅభిప్రాయాలను తీసుకొని కత్తి వ్రేటులో నూరుతూ కూర్చోవడం వ్యర్థకాలక్షేపమవుతుంది:-

అసెంబ్లీలో ప్రస్తావనకు వచ్చిన మర్రిశాఖ అంశంమంత్రుల పర్యటనలలో ప్రైవేటు వ్యక్తుల అతిథ్యం స్వీకారం:- మంత్రులు ప్రైవేటు వ్యక్తుల ఇళ్లల్లోనుకాం వేసి వారి మోటారుకార్లను వినియోగిస్తున్నారని అది సముచితంకాదని కొందరు సభ్యులు విమర్శించారు:- అలాకాకుండా మంత్రులు తమ పర్యటనల్లో రహదారి బంగళాలలోమాత్రమే మకాంవేసి ప్రభుత్వ వాహనాలను మాత్రమే వినియోగించాలని సభ్యులు సూచించారు:- ముఖ్యమంత్రి వెంగళరావుగారు మంత్రుల ప్రవర్తనా నియమావళిని తాను ఆద్యంతం పాటిస్తున్నానని తక్కిన మంత్రులకు సైతం అదేసలహా ఇచ్చామని స్పష్టం చేశారు:- చిన్న హంసపాదు:- మంత్రులు ప్రైవేటు అతిథ్యాన్ని స్వీకరిస్తే వాళ్లరవళి కీర్తి ఇనుమడించే అవకాశం ఉందదుగాని మంత్రుల రుజువర్తనను ఇనుమడింపచేసే మహత్యం రహదారి బంగళాలకు మాత్రం ఉంటుందా? మంత్రి వర్యులకు సహజంగా రుజువర్తన, పౌశీల్యం ఉండాలిగాని బాహ్యమైన ఆంక్షల్ని ఎన్ని విధించినా వారిని సత్ప్రవర్తనలోనే కట్టివేయగలుగడం అసాధ్యం:- స్వతస్సిద్ధమైన రుజువర్తనుడు సర్వథా ఒకే విధంగాఉంటాడు:- ముఖ్యాంశాలు ఇవిలావు - ఉన్నతంగా ఆలోచించాలి:- ఉన్నతంగా వ్యవహరించాలి:- మంత్రుల అంతరంగిక సలహాదారులెవరు? ఎటువంటి వారితో మంత్రుల సాంగత్యం నడుస్తున్నది? ఇవీ ముఖ్యాంశాలు:- కేంద్రసహాయం ఎంతభారీగా వచ్చినా దానిసద్వినియోగానికి ఇక్కడ సరియైన సన్నాహాలు సమకూర్చకపోతే ఎంతడబ్బు కుమ్మరించి నా సత్ఫలితాలురావు:- పారిశ్రామికాభివృద్ధికి కావలసిన సన్నాహాలేమిటి? తగినంత విద్యుచ్ఛక్తి ఉత్పాదనకూ నీటి సరఫరాకూ ఏర్పాట్లు జరుగుతున్నాయా? ఎలాంటి పరిశ్రమలు చేబడితే తక్షణ ఫలితాలువచ్చి నిరుద్యోగ నివారణకు ఉపకరిస్తాయో సమగ్రమైన సర్వేచేస్తున్నారా? చమురుకు శీఘ్రమైన కరువు వచ్చింది కనుక ధర్మల్ విద్యుత్పాదనకు కావలసిన నేలబొగ్గు నిరాటంకంగా సరఫరా జరిగే ఏర్పాట్లుచేశారా? కేంద్రం మూటవరుసగా 600 కోట్ల రూపాయలు ఇచ్చిందనుకుందాం అంతటితో సంబరపడి లాభం లేదు:- వాడని సద్వినియోగం చేసే ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయా? ఇలాంటి ముఖ్యాంశాలను పెద్దలందరూ కూర్చొని ఆలోచించి లౌకిక జ్ఞానంతో కృషిచేయాలిగాని చిల్లర మల్లర అంశాలను తీసుకొని తర్జన భర్జనచేస్తూ ఉంటే ఎక్కడున్న గొంగడి అక్కడే ఉంటుంది:- వ్యవహార దక్షత మీద దృష్టి కేంద్రీకరించాలి:-

గుజరాత్‌కు ఆహార ధాన్యాల సరఫరా

(16 పేజీ తరువాయి)

సభ్యులు, 7 మంది మాజీ మంత్రులుకేసిన ప్రతిపాదన గురించి కేం దినాయకులెవరూ కూడా ఆలోచించడంలేదని తిరిగిచెప్పి ఇక్కడికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ చిమనభాయి పటేల్ ప్రకటించారు. మంత్రి వర్గంలో మార్పులు చేయాలన్న అభిప్రాయం కూడా పటేల్‌కి లేదని అక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలోస్పష్టం చేశారు.

ప్రశాంత వాతావరణం నెలకొనే సూచనలు

అహ్మదాబాద్ నుండి మధుర సంపుటనలు మీకూ గుజరాత్ ప్రతినిధి పంపిన వివరం వేరే కలదు:- సూచనలు తగినవి నున్నాయి.

సబర్‌కాంతా జిల్లా, ఇలోడ్ పట్టణంలో లాఠీచార్జీ చేస్తున్న పోలీసులపై నుండి తప్పించుకోవడానికి పరిగెత్తిన బాలుడు నీటి కాలువలో పడి మరణించాడు. దేశం జిల్లా, ఉమేటి అనే పట్టణంలో పాఠశాల విద్యార్థులు మూడు ధాన్యపు దుకాణాలు లూటీ చేసి బాటిళ్ళ నిప్పంటించారు. సూరత్‌లో కూడా దుకాణాలను లూటీ చేసినట్టు వార్తలందాయి.

అహ్మదాబాద్ మున్సిపాలిటీకి చెందిన పెక్కు బస్సులను పాడలాడి నంది విద్యార్థులు తమ నిరసనను వేసుకొని ఆయా బస్సులపాటు బస్టాండులో తుక్కుగా. తమ నాయకులను విడుదలచేసి బాక్ మార్కెట్టిస్తాను. అక్రమ నిల్వదారులను అరెస్టు చేయవలసిందిగా కోరుతూ వారు అధికారులకు మెమొరాండాలు అందజేశారు.

పూనాఅగ్నిప్రమాదంలో శిశువు సజీవదహనం

పూనా, జనవరి 23 [పి.టి.ఐ]

పూనాలోని ఒక బస్తీలో నున్న ఒక అగ్ని ప్రమాదంలో 18 నెలల శిశువు సజీవంగా దగ్ధమయింది. ఈ ప్రమాదంలో వారుగు ఇళ్ళుకూడా కాలిపోయాయి.

రంగాపురం ఉర్సుకు 40 వేలమంది హాజరు

మహబూబ్‌నగర్, జనవరి 23

అష్టాంపేట తాలూకా, రంగాపురంలో ఈనెల 12న జరిగిన సరంజామా ఉర్సుకు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి దాదాపు 40 వేలమంది హాజరయ్యారు.

కేంద్ర యూనివర్సిటీ

(1 వ పేజీ తరువాయి)

ఇంతవరకు అసలు ప్రారంభమే కాలేదని ఆయన అన్నారు.

గత ఐదు లేక ఆరు నెలలుగా పత్రికా రాక మున్సిపల్ ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, గాంధీ జయంతి నాడు వారు బస్తీలకు వెళ్లారు వీధులలో తిరిగి మతుకోలలను వచ్చారిదని ఆయన అన్నారు.

చుక్కలనంటే ధరలు, జీవనానికి తీవ్ర మవుతున్న నిరుద్యోగ సమస్య ఎదురవుతున్న కొరత వంటి తీవ్ర సమస్యలను పస్తావించనుకూడా లేదని శ్రీ టి. పురుషోత్తమరావు (టి.పి.ఎస్) గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు.

వ్యవసాయోత్పత్తులపై ఆదాయపు పన్ను విధించాలనే కేంద్ర ప్రతిపాదనను ఆయన వ్యతిరేకించారు.

ఆ పన్ను విధించకుండా మే దానికి సవ్యజిప్పాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పాలబాయి గోవర్ధనరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

రైతులకు ఋణాలివ్వడంలో జాప్యం జరుగుతున్నదని, రసాయనిక ఎరువుల బ్లాక్ మార్కెట్ విస్తృతంగా సాగుతున్నదని కూడా ఆయన అన్నారు.

పోలవరంవద్ద బ్రిడ్జిని త్వరగా నిర్మించాలని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి ఎన్. విజయలక్ష్మి కోరారు.

రైతులకు ఎరువులు తగినంతగా సరఫరా జరుగడానికి వీలుగాను, రుణాలు లభించడానికి వీలుగాను వారికి పాసీబుక్కులు ఇవ్వాలని ఆమె సూచించారు.

కాంగ్రెస్ సభ్యురాలు కుమారి ఎం. కమల రెండు వేర్పాటువాద ఆందోళనలను ప్రస్తావించి స్వార్థపరులు పిలిచి తమ ప్రయోజనాలకోసం వాడుకున్నారని అన్నారు.

భూసంస్కరణల వలితంగా మిగులు భూములను పంపిణీచేసేటప్పుడు ఆ మిగులు భూములను పొందినవారికి వాటిని సాగుచేయడానికి అవసరమైన సహాయం అందజేయడానికి కూడా ప్రభుత్వం చర్యలు గైకొనాలని ఆమె సూచించారు.

ఆంధ్ర వేర్పాటు ఉద్యమం ఇంకా సజీవంగానే ఉన్నదన్న అభిప్రాయాన్ని ఖండి పెంటెంట్ సభ్యుడు శ్రీ వి. గోపాలకృష్ణారావు వ్యక్తం చేశారు.

ప్రజలందరికీ కూడా దక్కాయనిన ఎరువులు తగినంతగా లభించేలా ప్రభుత్వం చర్యలు గైకొనాలని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి మంగళాయారమ్మ కోరారు.

అగర్యాపేటవద్ద సిమెంట్ ఫ్యాక్టరీని వెంకాట్లపై అనుకూలాలను పరిశీలించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. నాగేశ్వరరావు కోరారు.

నందిగామ వరకు కాలువ తవ్వాలని అయితే నాగార్జునసాగర్ నుండి దానికి నీరు మాత్రం లభించడం లేదని ఆయన అన్నారు.

గోదావరి జిల్లాలను విశాఖపట్టణానికి సరఫరా చేయడం పట్టణ మ్యూనిసిపాలిటీ సభ్యుడు శ్రీ పోతిన సన్యాసిరావు పార్లమెంటులోనూ ఈ నిటిని కేవలం పారిశ్రామిక అవసరాలకు మాత్రమేకాక, ఇరిగేషన్ పనులకు కూడా వినియోగించాలని ఆయన సూచించారు.

హరిజనులకు ఇళ్ళస్థలాల కేటాయింపుపై నిషేధాన్ని ఎత్తివేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు సూచించారు.

పొగాకు రైతులు ఎదుర్కొంటున్న చిక్కులను కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ డి. శంకరయ్య వివరించారు. రైతులవద్ద పొగాకు కొనడానికి ప్రభుత్వ వాణిజ్య సంస్థ కృషి చేయాలని ఆయన సూచించారు.

హరిజనులకు ఇళ్ళస్థలాల కేటాయింపుపై నిషేధాన్ని ఎత్తివేయాలని కాంగ్రెస్ సభ్యులు శ్రీమతి భానుతిలకం కూడా కోరారు. ఈ కేటాయింపులను భూసంస్కరణలలో ముడిపెట్టరాదని ఆమె అన్నారు.

అన్ని జిల్లాలలోను తగిన విధంగా పరిశ్రమలను నెలకొల్పాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అయ్యప్ప సూచించారు.

సాంఘిక సంక్షేమ వాసతులలో ఉండే వారికి స్టైపెండ్ పెంచాలని ప్రోగ్రెసివ్ బ్లాక్ సభ్యుడు శ్రీ వి. బి. తిరుమలయ్య కోరారు.

దేవేత కార్మికులకు తగిన వేతనాలను నిర్ణయించాలని, చేనేత పరిశ్రమలకు నిధులను పెంచాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. కోటయ్య కోరారు.

పోడంపాడు ప్రాజెక్టు రెండవదశను పూర్తి చేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి. రామశర్మ కోరారు. నల్గొండజిల్లాలోని దేవరకొండ వద్ద ఆయుధం నూనె ఫ్యాక్టరీని త్వరగా నిర్మించాలని ఆయన కోరారు.

ఎస్. జి. ఎస్ సభ్యుడు శ్రీ డి. వెంకటేశం కాంగ్రెస్ సభ్యులాలు కుమారి రత్నాబాయికూడా ప్రసంగించారు.

స్వామి రామానందతీర్థ రెండవ వర్ధంతి

హైదరాబాద్, జనవరి 23 (పి.టి.ఐ)

స్వాతంత్ర్య యోధుల సంఘ ప్రధాని నున్న గాంధీభవన్‌లో స్వామిరామానందతీర్థ రెండవ వర్ధంతి జరిగినది. కాటం లక్ష్మీనారాయణ (భద్రాచలం) పతాకాన్ని స్వామిరామానందతీర్థ నిస్వార్థమైన సాయుధ పోరాట స్వాతంత్ర్య చరిత్రను నమ గంగా ప్రారంభించడమే ఆయనకు నివాళిగా స్మారక చిహ్నం కాగలదని అన్నారు. శ్రీ రామ్మెత్తల శేషగిరిరావు స్వామిజీ గుణగణాలనువివరించారు.

కిర్లంపూడి చక్కెర మిల్లు విస్తరణ

హైదరాబాద్, జనవరి 23

తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలోని కిర్లంపూడి చక్కెర మిల్లు విస్తరణకు ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది.

సభకో మంత్రుల విధుల బదలీపై స్పీకర్ రూలింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23

ప్రత్యేకంగా ఎవరో ఒక మంత్రి లేక ముఖ్యమంత్రి తూడవలసిన వ్యవహారాలను అనివార్యమైన పరిస్థితులలో మాత్రమే ఇతరులకు అప్పగించవలసివస్తుందని అయితే సర్వసాధారణ అవసరాలకు పరిగణించరాదని స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి వేరు విధాన సభలో రూలింగ్ ఇచ్చారు.

ఒక మంత్రి పేరు మీదుగా లేక ముఖ్యమంత్రి పేరు మీదుగా జరగవలసిన వ్యవహారాలను ఇతర మంత్రులకు బదిలీచేయడమే అనివార్యమైనప్పుడికి సాధారణంగా అలా చేయకుండా నిరాకరించకోవడమే మంచిదనీ, ప్రత్యేకమైన పరిస్థితులలో మాత్రమే అలా చేయాలనీ తాను భావిస్తున్నట్టు శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి పేరు మీదుగా ఆయన నిర్వర్తించవలసిన వ్యవహారాలను, శాసన సభ ప్రస్తుత సమావేశాల కాలంలో, విధాన సభ బులెటిన్ పేర్కొన్న విధంగా అయా మంత్రులు నిర్వహిస్తారని ఈ నెల 18న జారీ అయిన బులెటిన్ పేర్కొన్నది. ఈ బులెటిన్‌ను 21వ తేదీన సభ్యులకు అందజేశారు. ముఖ్య మంత్రి పేరిట ఉన్న వ్యవహారాలను ఇతర మంత్రులకు బదిలీచేసే పద్ధతిని స్వీకరించాలని శ్రీ సి. వి. కె. రావు వాదించారు. ఈ విషయం పరిశీలించి స్పీకర్ తమ అభిప్రాయం ప్రకటించాలని ఆయన కోరారు.

అసెంబ్లీలో విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

యించినది 15 శాతం మిరపకాయల్ని అక్రమదారులకు అప్పగించాలని కలిగినదనే మాట కాదనేందుకు లేదని ఆయన చెప్పారు.

గత ఖరీఫ్ పంట కాలంలో ధాన్యం ఉత్పత్తి మున్నెన్నడూ లేనంతగా, అంటే 41 లక్షల టన్నులమేర ఉన్నదనీ ఆయన చెప్పారు.

ఇలాంటి మొత్తం ఎరువులలో మూడింట రెండు వంతులమేర స్వదేశీ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయివేశాన్నాయి. రాష్ట్ర పరిధుల అధికార పరిధిలోకి ఈ ఫ్యాక్టరీలూనందున వాటి తమ స్వాధీనపరిచి లాభాలు ఎరువులు సరఫరా చేసుకునే శక్తి ఉన్నదనీ, స్వేచ్ఛ మార్కెట్‌లో ఎరువుల నిల్వలు అధిక మొత్తంలో ఉన్నాయనడానికి అదే కారణం కావచ్చునని ఆయన అన్నారు. కొన్నిచోట్ల రకాలు పరిచయంచేసినప్పుడికి తమకు ఇవ్వబడిన రీతిలో వ్యాపారులు అమ్ముకొనే అవకాశం లభించిందనీ, ఆ సంగతి వల్లనే చిక్కు ఏర్పడుతుందనీ ఉప ముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎరువుల ఫ్యాక్టరీల మేనేజింగ్‌తో మాట్లాడి ఎవరికి ఎరువులను పంచాయతీ సమితి అధికారులు రైతులకు జారీ చేసే పద్ధతిపై పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశారని దేశంలో ఉత్పత్తి అయ్యే ఎరువులలో మిగతా ఏడవ శాతం పంపిణీ ప్రయివేటు సంస్థల అధీనంలో ఉన్నదని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని దేశంలో ఉత్పత్తి అయ్యే ఎరువులను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పంపిణీ చేయడానికి అవకాశం కల్పించే తప్పు పరిస్థితి ఎక్కువగా పెరుగుతుందని పరిశీలించడం సాధ్యం కాదని ఆయన సూచించారు.

సంపన్న రైతులు తమ ఎరువుల అవసరాలకు ఎంత ధర అయినా చెల్లించి ప్రయివేటుల నుండి తీసుకొంటున్నారని అందువల్ల ఎరువుల ధరలు పెరగడం మార్కెట్‌లో అమ్మకం కాకుండా పోవడం జరుగుతున్నదని ఉప ముఖ్యమంత్రి వివరించారు.

ఎరువుల కొరత తీవ్రంగా ఉన్నందున ఎల్లా జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితి సంఘాలు వందిని ముందుకు వచ్చి రైతులకు సరిగా ఎరువులు లభించేలా చేయవలసిన అవసరం ఏర్పడినదని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

తాలూకా వి. సత్యనారాయణ (కమ్యూ) ఎరువులను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారని ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి పటా ప్రతినిధుల కమిటీలను ఏర్పాటు చేయాలని ఎరువుల పంపిణీకి రైతులకు కార్డు పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరారు.

ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఎస్.టి ఎస్) ఎక్కువ రాయలసీమ ఇచ్చే రకాలకు 65 శాతం ఎరువులను కేటాయించడం సమంజసంగా లేదన్నారు.

టి. పురుషోత్తమరావు (ఎస్.టి.ఎస్) ఎరువుల కొరత అంత తీవ్ర స్థాయిలో ఎప్పుడూ పొడకొనలేదన్నారు.

శ్రీమతి ఎం. కమలమ్మ (కాం) భారత ఎరువుల కార్పొరేషన్ కోరులో రాష్ట్రం నుండి ఇద్దరు డైరెక్టరు ఉండాలని సూచించారు.

ఎం. భానాదాస్ (కాం) పారిజనులు నిమగ్నమైన తరగతులకు దాపినంతగా ఎరువులను సరఫరా చేయించాలని కోరారు.

ఇంకా సిహెచ్ శాస్త్రయ్య (కాం) జి. నాగిరెడ్డి (ఎస్.టి ఎస్) ఎన్. వెంకట రత్నం (కాం) కె. వారాయణ (కాం) బి. రామకర్మ (కమ్యూ) చర్చలో పాల్గొన్నారు.

న్యూయార్క్‌లో ఆలయ నిర్మాణానికి తిరుపతి దేవస్థానం విరాళం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23

తిరుపతి దేవాలయం ఆదాయాన్ని సాధ్యమైనంతవరకు రాష్ట్రంలోనే ఖర్చు చేయాలని తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డుకు ఆదేశాలు జారీచేయనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు విధానసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

తిరుపతి దేవస్థానానికి చెందిన ప్రశ్నల సంచర్యలో జోక్యం చేసుకుంటూ ఆయన పై విషయం చెప్పారు.

తిరుపతి దేవాలయం ఆదాయాన్ని పేదలకు ఇళ్ళు నిర్మించడానికి వినియోగించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. శ్రీకృష్ణ చేసిన సూచనను దేవాదాయశాఖమంత్రి శ్రీ సూర్యనారాయణరాజు అంతకుముందు తిరస్కరించారు ఈ ఆదాయాన్ని హిందూమత ప్రచారానికి వినియోగించాలనేది దేవస్థానం లక్ష్యమని ఆయన అన్నారు.

న్యూయార్క్‌లో హిందూ దేవాలయాన్ని నిర్మించడానికి అక్కడి హిందూ సొసైటీకి తిరుపతి తిరుమలదేవస్థానం 20 వేలరూపాయల విరాళం ఇచ్చిందని ఆయన శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రధాన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ దేవాలయం నిర్మాణానికి 1973-74 మిగులు నిధులనుండి 5 లక్షల రూపాయలను గార్డెటు మంజూరుచేయాలని తిరుపతి తిరుమల దేవస్థానం ప్రతిపాదనను పరిశీలించి ఆమోదించినదని కూడాఆయన తెలిపారు.

ఈ దేవాలయంకోసం శిలా విగ్రహాలను సికింద్రాబాద్‌లో ప్రముఖ శిల్పులుకియారు చేస్తున్నారని ఆయన చెప్పారు.

1971-72లో తిరుపతి తిరుమల దేవస్థానం ఆదాయం 10,19,18,101 రూపాయలని మంత్రి మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ల జీతాలు పెంచే విషయమై యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23

రాష్ట్రంలోని మూడుజిల్లాలలో మినహాయించి తక్కిన అన్ని జిల్లాల్లో తాలూకాకు ఒకటి చొప్పున మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులు ఉన్నాయని ఉపముఖ్యమంత్రి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి నేడు విధానసభలో చెప్పారు.

కోయంబత్తూరు, గుంటూరు, కడప జిల్లాలలో మాత్రం ప్రతి తాలూకాలో మున్సిఫ్‌కోర్టులు ఏర్పాటు కావలసిన శ్రీ టి. నరసింహారెడ్డికి సమాధానమిస్తూ ఉపముఖ్యమంత్రి చెప్పారు. ఈ మూడు జిల్లాలకు ఆ ఏర్పాటును విస్తరించినట్లయితే యేటా 50 లక్షల రూపాయలు, మొదట్లో 20 లక్షల రూపాయలు అవసరమవుతాయని చెప్పారు. ఇబ్బంది అందుకనే కాకావే తప్పని తేల్చారని అన్నారు.

శ్రీ తుడిపూడి ప్రభాకరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఉపముఖ్యమంత్రి కోర్టులకు, న్యాయాధికారులకు భవనాలు నిర్మించే ప్రతిపాదనకూడా ఉన్నట్టు చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటరు అవసరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ల జీతాలు 1948 నుండి పెంగలేదని, అయితే పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని అన్నారు. ఇప్పుడు కూడా ఉదనవు పనిచేసినప్పుడు వారికి అదనపు పారితోషికం ఇచ్చే పద్ధతి అమలులో ఉన్నదన్నారు.

మధ్య ప్రాచ్యంలో ఇక అమెరికా మధ్యవర్తి పాత్ర వహిస్తుందట

వాషింగ్టన్, జనవరి 23 (రాయిటర్)

పశ్చిమ ఆసియాలో, అమెరికా ఇక ముందు కేవలం ఇజ్రాయిలుకు మద్దతు ప్రకటించకుండా, ఒక మధ్యవర్తిగా వ్యవహరిస్తుందని అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ నిన్న ఇక్కడ సూచన ప్రాయంగా చెప్పారు.

ఇజ్రాయిల్, అరబ్ దేశాల ఉపసంహరణ ఒప్పందాలపై పరిశీలనలో మాట్లాడుతూ డాక్టర్ కిసింజర్ పై అంశాలు అవుతున్నది గమనిక, చమురు సరఫరా తగ్గింపు విషయంలో ఆంక్షలు త్వరలోనే తొలగిస్తారని అమెరికా ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఒకవేళ ఆంక్షలను తొలగించకపోతే, తమ విశ్వాసం ఆరిపోగలదని కూడా ఆయన అన్నారు. పశ్చిమ ఆసియాలో పరిస్థితి దిన దినం దిగజారగలదని కూడా ఆయన అన్నారు.

తరువాత విషయంలో ఆంక్షలు త్వరలోనే తొలగిస్తారని అమెరికా ఆశిస్తున్నట్టు ఆయన అన్నారు.

అనంతరం మొదటిసారిగా పత్రికా విలేకరులకు అమెరికా ప్రతినిధులు పరిషత్ లో మాట్లాడుతూ డాక్టర్ కిసింజర్ పై అంశాలు అవుతున్నది గమనిక, చమురు సరఫరా విషయాలు చెప్పారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ కార్యాలయము
సికింద్రాబాద్ డివిజన్

టెండరు ప్రకటన నెం. 15

క్రింద తెలిపిన పనులకు ఎంసి హెచ్‌లో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి 11-2-74 వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలలోగా సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. అదే రోజున మధ్యాహ్నం 3.15 గంటలకు తెరవబడును. టెండరు నోటీసు, మున్సిపల్ ప్రెస్‌లో 8-2-1974వ తేదీన మధ్యాహ్నం 12.00 గంటలలోగా లభిస్తుంది.

టెండరు డాక్యుమెంటు అదేరోజు రెవెన్యూ రసీదు లతో పాటుగా దరఖాస్తులు 28-1-1974 వ తేదీ మధ్యాహ్నం 12-30 గంటలలోగా స్వీకరింపబడును. టెండరు నోటిఫికేషన్‌ను దిగువ సంతకంజేసినవారి కార్యాలయమునుండి 7-2-1974వ తేదీలోగా పొందవచ్చును.

ఎటువంటి కారణం చూపకుండా ఏ టెండరూ లేదా అన్ని టెండర్లనూ అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు కాంపిటెంట్ అథారిటీకి హక్కుగలదు.

క్రమ సం.	పని పేరు	అంచనా విలువ	ధరావతు సొమ్ము	టెండరు ఫారం వెల	పని పూర్తి గడువు
1.	సికింద్రాబాద్ బేగంపేటలో ఓల్డ్ కస్టమ్స్ కార్యాలయంలో సిమెంట్ కాంక్రీట్ రోడును వేయుటకు.	48,800/-	1,216/-	5.15	ఒక నెల
2	బేగంపేటలో ప్రస్తుతం వున్న 'మాన్‌హోల్ II నుండి డ్రెయిన్ మరియు బాక్సును తవ్వితీసి వేయుటకు 6" వ్యాసం సీసపుగొట్టాలు వేయుటకు.	4,700/-	120/-	డిటో	డిటో
3	సికింద్రాబాద్ బేగంపేట (పార్ట్ I మరియు II) నందు ప్రస్తుతంవున్న 12" వ్యాసం సి. ఐ. పైపులను తొలగించి వేయుటకు.	11,800/-	290/-	డిటో	డిటో
4.	బేగంపేటలో మెటీరియల్ లభితతో నమా పటిక్ బాయర్‌పొండ్ పోసులలో 1/3" వ్యాసం సి. ఐ. పైపులను వేయుటకు.	6,000/-	160/-	డిటో	డిటో
5	సికింద్రాబాద్ బేగంపేట (ఓల్డ్ కస్టమ్స్ ఆఫీస్ (పార్ట్ I మరియు II) లో వేయబడ్డ రాళ్ళను వేయుటకు.	20,000/-	500/-	డిటో	డిటో
6	సికింద్రాబాద్, బేగంపేటలో వికి మెయిన్ రోడ్డుపై 9" × 15" ఎన్. డబ్ల్యు. డ్రెయిన్ వేయుట.	14,600/-	1,600/-	డిటో	డిటో
7.	సికింద్రాబాద్ బేగంపేటలో ఓల్డ్ కస్టమ్ ఆఫీ

సుప్రసిద్ధులు 150 సంవత్సరాలు

డాక్టర్ మాలిక్ ఆర్. ఎమ్. పి.

బలము, శక్తి, అన్నివిధముల గల బలహీనతలకు నమ్మకంగాను ప్రత్యేకంగాను నయం చేయగల నిపుణులు వైద్య వృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి.

సంప్రదించు వేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంటల సాయంత్రం 5.00 నుండి 8.00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ ఫోన్ 61401

ముందస్తు అంటే సంప్రదించుటకు పర్మిషన్, నారాయణగూడ హైదరాబాదు.29

జెన్సన్ & నికల్సన్ వారి

బ్రోలాక్

భారత దేశపు ప్రప్రథమ

పాలీయూరెథేన్ ఎనామిల్

★ చాలా దృఢ మైనది

★ చాలా తొందరగా ఆరెడిది

★ చాలా మన్ని కైనది.



రాబియలేక్ ఎమల్షన్ సృష్టికర్తలిచ్చెది

ఒక సువర్ణోత్సవ కానుక.

OBM 2927C/TGL



"మా ఉషా ఎలక్ట్రిక్ పంప్ నాకు చాల సంతృప్తికరంగా పనిచేస్తోంది."



ఉషా ఎలక్ట్రిక్ పంప్ సెట్

- అనగం ISI ఆమోదించిన మోటరు
- అత్యుత్తమ తర్వాత సర్వీసు అత్యుత్తమమైనవి.

ప్రత్యేకాంశాలు:

- 5 గంటకు 1,00,000 లీటర్ల (22,000 గాలన్లు) నీరు తోడుతుంది.
- ఎక్కువ గడువించే అవకాశం లేకపోతే మోటారు ఎన్నో గంటలు పని చేస్తుంది
- 380-440 ఓల్టుల రేంజిలో 'ఓరుగుడుతులు' లేకుండా, పేకెట్ కోకుండా మోటారు పనిచేయగలదు.
- 'ఇ' క్లాస్ ఇన్సులేషన్
- రెండు నమూనాల్లో లభిస్తుంది: 3 ఇంచుల 5 హార్స్‌పవర్
- ఒక సంవత్సరం గ్యారంటీ

"ఉషా" ఎలక్ట్రిక్ పంప్ పెట్ల తయారీదారు "ఉషా" మోటరు, కిరణ్ పంప్ పెట్లు కూడా తయారు చేస్తారు.

ఉషా ఎలక్ట్రిక్ పంప్ సెట్ పెట్టుకోండి—బంగారు పంటలు పండించుకోండి

ఎల్లైడ్ సేల్స్ కార్పొరేషన్

188/184, [illegible]

యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురం ముఖ మండపాల నిర్మాణానికి కృషి

దేవాలయాభివృద్ధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని ప్రజలకు దేవస్థానం విజ్ఞప్తి

యాదగిరిగుట్ట, జనవరి 23

యాదగిరి-శ్రీనరసింహస్వామి ఆలయము ముఖ మంటపము పశ్చిమ భాగమున రాజగోపురము నిర్మాణానికి ప్రతిపాదనలో నుండ గడుల నూతన దర్శనాల నిర్మాణానికి ఉదారంగా విరాళాలిస్తారని యాదగిరి దేవస్థానం దర్శన రుసుము ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆలయ ముఖ మంటపము రాజగోపురం నిర్మాణానికి 24 అడుగుల వ్యయమవుతుందని వందగడుల దర్శనాల నిర్మాణానికి పది లక్షలు వ్యయమవుతుందని ట్రస్టు కమిటీ పక్షాన విజ్ఞప్తి చేశారు.

విరాళాలు ఇచ్చి సహకరించేవారు గోత్రంతో సహా రాజగోపురంపైన దర్శనాల గదుల పైన రికార్డు స్తంభాలలో తెలియజేస్తారు.

టెన్నిస్ ఆడేవారికి వచ్చే జబ్బులు

న్యూఢిల్లీ, జనవరి 23

టెన్నిస్ ఆట పేరుమీదుగా, ఈ ఆటవల్ల వచ్చే జబ్బులు ఒకటి తాము కొన్ని పద్ధతులలో బయటికొస్తేవారికి "టెన్నిస్ ఎల్బో" అనే జబ్బు వస్తుందని నిర్ణయము. తరచు ఆడేవారికి, ముఖ్యంగా ఆడేవారికి కూడా ఈ జబ్బు వచ్చే అవకాశం ఉన్నదంటారు. మరొకరకం టెన్నిస్ జబ్బున్నప్పుడు అది ఆకస్మికగా ఎప్పుడైనా బుద్ధిపుట్టి ఆడేవారికి మాత్రమే వస్తుంది. దీనిని 'టెన్నిస్ లెట్' అంటారు. ఇది కాలి బొటన వేలికి గాని, లేదా దానికి దాని పక్కన వేళ్లకి కూడా వస్తుందట. ఇటీవల ఈ జబ్బు బాధ పడుతున్నదని డాక్టర్ రిచర్ గిల్స్ అనే అమెరికన్ వైద్యులొకరు చెబుతున్నారు. కాలి వేళ్లలో ఎక్కువ పొడవున్న దానికి సాధారణంగా ఇది వస్తుంది. తరచు మొదటి రెండు వేళ్లకు వస్తుంది.

నవజీవనం సర్వోత్కృష్టాన్ని పొందుటకు

డాక్టర్ ఎం.బి. చౌదరి (గవర్నమెంటు రిజిష్టర్డు)తో సంప్రదించండి.

సంప్రదించు సమయాలు: ఉ॥ 8 గంటలనుండి రాత్రి 9 గంటలవరకు

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్ టాకీస్ ఎదుట

బాంబాగ్ రోడ్, హైదరాబాదు.

సిటీ ఇంజనీరు కార్యాలయము

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు తుడిఖాన్, హైదరాబాదు-ఆం.ప్ర.

తేదీ: 21-1-1974

నెం: 81

ప్రకటన

4-1-1974 వ తేదీ గల ప్రకటన నెం. 80 లో గల 11 పనులకు టెండరు స్వీకరించి ఆఖరు తేది 28-1-1974 వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు పొడిగింపు జరిగినది.

సం/-

సిటీ ఇంజనీరు, ఎం.సి.హెచ్.

కొనుగోలుదార్లకు హెచ్చరిక

మూసాపేట గ్రామము మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు ఆం.ప్ర. పార్టు కిలో బ్లాక్ నెం 8లో గల సర్వే నెం. 146/1, 146/4, 146/5, 146/6, 146/9, 128/1, 128/2 మరియు 128/జంలోని 64 ఎకరాల 8 గుంటల విస్తీర్ణంగల భూమికి ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాదు, ఖైరతాబాదుకు చెందిన శ్రీ వెంకటరమణ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీవారు అస్తవ్యస్త యజమానులనియు మరియు పెత్తనం భూమిపై ఏ వ్యక్తి కైనా ఎట్టి హక్కులు, దస్తావేజులు లేదా ఆక్షేపణలు లేవనియు ఇందుమూలంగా ప్రజలకు తెలియ పరుచనైనది.

పై భూమికి ఎట్టి హక్కులు, దస్తావేజులు లేదా ఆక్షేపణలు లేని ఎవరో తెలియని అనధికార వ్యక్తులు తాము యజమానులమని చెప్పుకుంటూ పై భూమిని అమ్ముతున్నారని కొంత విశ్వసనీయమైన సమాచారం మాకు తెలియ వచ్చింది. కాబట్టి పై భూమిని లేదా కొంత భాగంను గాని ఎట్టి లావాదేవీలు జరపరాదని హెచ్చరించడమైనది. అట్లుగాక అందుకు భిన్నంగా వారు చేసేయెడల తరువాత అన్ని విధముల నష్టనష్టాలకు వారే బాధ్యులగుదురని కూడా హెచ్చరించడమైనది.

జి. రామకృష్ణయ్య

జి. ధనంజయ

అడ్వొకేట్

శ్రీ వెంకటరమణ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ

ఖైరతాబాదు, హైదరాబాదు

(R-3363)

యు.జి.సి. చైర్మన్‌తో కళాశాల టీచర్ల ప్రతినిధుల చర్చలు

హైదరాబాద్, జనవరి 23

పదోన్నతి, పోస్టులు కళాశాలల టీచర్ల సంఘం ప్రతినిధులు నిన్న అక్కడి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ జ్ఞాన్ జాకిర్‌ను కలుసుకుని టీచరు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆయనకు నివేదించారు.

దేశమంతటా యూనివర్సిటీ, కాలేజీ టీచర్లకు యు.జి.సి. అధికారులతో సమానంగా ఒకే వేతనాలు వర్తించేలా ఉండాలని యూ.జి.సి. గ్రాంట్స్ కమిషన్ సిఫారసు చేసినదని, దీనివలన పదోన్నతి తన సమస్యను ఇంకా పరిష్కరించలేదని డాక్టర్ జాకిర్ వారికి తెలిపారు.

దీనికి సంబంధించి పోస్టులను సృష్టించేయాలని కమిషన్ సిఫారసు చేసినప్పటికీ దీనివల్ల ప్రభుత్వం ఉద్యోగాలలో ఉన్న వారిని కాపాడగలిగినప్పటికీ, వారి వేతనాలను తగిన విధంగా సవరిస్తారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీలలో టీచర్లకు 400-700 స్కేలు అమలుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని ప్రతినిధులు డాక్టర్ జాకిర్‌ను కోరారు.

దీనిని సానుభూతితో పరిశీలిస్తానని ఆయన అన్నారు. జి వర్గ ప్రతినిధులతో త్రియుతులు కె. జగన్నాథన్, ఎస్. శ్రీధర్, స్వామి, కె. సుబ్రహ్మణ్యం, సయ్యద్ గౌసుద్దీన్ ఉన్నారు.

నైరాశ్యంతో యువకుని ఆత్మహత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23

మర్యాద పోయిందని నతడుడ మనస్తాపం, జీవితంపై విరక్తి కల్గి అనారోగ్య అనే నిరాశతో యువకుడు ఒకరు గుండెకుడు లో గురువారం మధ్యాహ్నం రైల్వేస్టేషన్ మహాదేవపురం వెళ్ళి తాను ఇంతకు ముందు తీసిన తరువాత తనకు అంత్య క్రియలు జరగ అరిపించాలని ఉద్దేశించి తనకోసం వెతికేందుకు ఆయన ఎటువంటి సమాచారం ఇగిన సమయం గాక అక్కడ ఆత్మహత్య చేసుకున్నాడు.

